
# తొయ్యలి కట్టిన తొలిచీర




—కలువ కొలను సదానంద

ఏదో విశేషం వుంటేనే తప్ప, ఈడొచ్చిన కన్నెపిల్ల ఆ యిల్లూ ఈ యిల్లూ అదేపనిగా తిరగదు వీధివీధీ తిరక్కుండా – ఉన్నచోటే వుండిపోతే, అది ఉత్సవ విగ్రహం ఎందుకవుతుంది ?

ఇందిరక్క యింటికెళ్ళి 'ఈ నెల చందమామ వచ్చిందా' అని అడగటం, కాంతమ్మగారి దొడ్లోకి వెళ్ళి కరివేపాకు కోసుకురావటం, పేరిందేవమ్మకు పిండి జల్లెడ యిచ్చి రావడం – యివన్నీ వొట్టి సాకులే !

పదహారేళ్ళ పరువాల మొగ్గ చారుమతి ఆవేళ తొలిసారిగా చీర కట్టింది అందరూ చూచి ఓహో అని ముక్కున వేలేసుకోకపోతే, సింగారించుకున్న చీరకు సార్థకత ఏముంది ? అదీ అసలు సంగతి !

రెండేళ్ళ కిందట పెద్దమనిషై కూర్చున్నప్పుడు పదకొండో రోజున యింట్లోకి తీసుకుంటూ, "చిన్నపిల్లేకదా, చీర కట్టడమెందుకూ, మొరటుముచ్చట !" అని, పట్టు పావడా వోణీ కట్టబెట్టి నలుగులు పెట్టారు ఇంట్లోవాళ్ళు అప్పటినుంచీ ఇప్పటిదాకా వోణీలే !

ఒంటిమీద చీర జరజరలాడే తొలి చక్కిలిగిలి – యిదే !

లేడికి లేచిందే పరుగు, కొత్తచీర కట్టుకోగానే, చారుమతికి తియ్యటి పొగరు !

కవి చారుమతిని వర్ణించగలడు విడిగా ఆ చీరనూ వర్ణించగలడు అయితే ఆ చీరలో ఒదిగిపోయిన చారుమతిని, లేదా చారుమతిని పొదివి పట్టుకున్న ఆ చీరనూ మాత్రం వర్ణించలేడు అది ప్రకృతి ధరించిన కొత్త అందం ఆ అందాన్ని మాటల్లోకి తేవటానికి కొత్త భాషే, కొత్త ప్రాసో కావాలి

పూలతేరులో అమ్మవారి దివ్యమంగళ విగ్రహం వూరేగుతుంటే తొంగిచూడటానికే బద్ధకించి దుప్పటి బిగదీసుకునే మగవాళ్ళు ఆ రోజు చీర కట్టుకున్న చారుమతిని చూడటానికే వీధిలోకి వచ్చారు

ఆడవాళ్ళ ముఖాలన్నీ చేటలంతయినాయి

—"ఎక్కడ కొన్నారే చారూ, ఈ చీర ?"

—"అబ్బ ! చీరలో ఎంత బాగున్నావే చారూ!"

—"ఎవరూ ? చారుమతేనా ?"

పొంగిపోయిన చారుమతికి పైట నిలవలేదు దరహాసాలూ దోర సిగ్గులూ ఆమె దవడల్లో ఉప్పిడిబియ్యంలా నానిపోయాయి స్తంభాల చాటున దాగుడు మూతలాడినంత వేగంగా, అన్ని ఇళ్ళూ తిరిగి రావటానికి అరగంటసేపే పట్టింది చారుమతి అలసట తీర్చుకుందామనుకున్నది కానీ, ముఖ్యమైన ఇల్లొకటి మిగిలేపోయిందన్న విషయం చటుక్కున గుర్తొచ్చింది తన సోయగాన్ని సుబ్బమ్మత్త చూడనేలేదు !

ఈ ఆలోచన వచ్చిన మరుక్షణమే ఆమె కాళ్ళు సుబ్బమ్మ యింటి వాకిలిదాకా కదిలి వచ్చేశాయి

ఆమె కన్నెపరుగులకు కలల పగ్గాలు పడబోతున్నది ఆ యింట్లోనే !

తలుపు మూసివుంది కానీ, లోపల గొళ్ళెం పెట్టలేదు తలుపు నెట్టుకుని నడవలోకి వెళ్ళి, "అత్తా !" అంది చారుమతి.

పక్కన గదిలోనుంచి వెంకటాచలపతి లేచి వచ్చాడు ఆమెను కళ్ళప్పగించి చూస్తూ "ఏం కావాలి ?" అన్నాడు

"డిసెంబర్‌పూలు కోసుకుందామనీ "

"కోసుకో పో !"

సుబ్బమ్మ యిల్లు పొడుగ్గా వుంటుంది ఇల్లు ఎంత పొడుగో దొడ్డి కూడా అంతే పొడు చారుమతి లోపలికి నడిచింది వంటింట్లో సుబ్బమ్మ లేదు. పెరట్లోనూ లేదు చారుమతి పూలమొక్కల గుబురుల్లోకి వెళ్ళింది

వెంకటాచలపతి వీధితలుపు దగ్గరగా వేసి దొడ్లోకి వచ్చాడు. కన్నార్పకుండా ఆమెను చూస్తూ, దూరంగా నిలబడ్డాడు సిగ్గుల్ని మూటగట్టుకుంటున్నట్టు, చారుమతి పువ్వుల్ని కోసి, ఒళ్ళోవేసుకుంటోంది

వెంకటాచలపతి ఎమ్.కామ్. పూర్తి చేశాడు. వయసొచ్చిన తరవాత కూడా చారుమతి అతణ్ణి వెంకూ, వెంకూ అంటుండేది ఒక రోజున మూతి మీద పొడిచినంత పనిచేసింది సుబ్బమ్మ "ఏమిటే అది, చిన్నా పెద్ద లేకుండా ? నువ్వెంతా, వాడెంతా ?

ఇంకోసారి వెంకూ అన్నావంటే, మూతిమీద పొడుస్తా చూసుకో !''

''ఇంకేమనాలమ్మా మరి ?''

సుబ్బమ్మ నిమిషంపాటు నిశ్శబ్దంగా వుండి, ''నీ యిష్టం ! పేరు పెట్టే మాత్రం పిలవకు !'' అంది

అప్పటి నుండీ— ఏ సంబోధనా లేకుండా అతడితో పొడిపొడి మాటలు మాత్రం మాట్లాడటం అలవాటయింది, చారుమతికి

''అత్తయ్య యింట్లో లేదే ? ''

''మొన్నొచ్చింది చూడూ, చుట్టం— ఆవిణ్ణి బస్సెక్కించటానికి తోడుగా వెళ్ళింది ''

తొట్టెడు నీళ్ళలో బొట్టెడు అత్తరు ఒలికినట్లు చారుమతి చూపుల్లో కొద్దిపాటి బెదురు గంతులేసింది

వెంకూ పూలచెట్ల దగ్గరికి నడిచివచ్చాడు ఆమె పైట సర్దుకున్నది

''ఈ చీరలో నువ్వు చాలా అందంగా వున్నావని అన్నారుకదూ అందరూ ?''

''ఏమో !''

''నువ్వు కట్టుకున్నందుకు ఈచీర ఎంత అందంగా వుందో తెలుసా ?''

పెదవులు బిగించి, బుగ్గలు వుబ్బించి, గర్వంగా నవ్వింది చారుమతి

వెంకూ తానుకూడా అరచేతినిండా పువ్వులు కోసి, ఆ చేతిని ఆమెవైపు చాచాడు ఆమె వాటిని ఒడిలో వేయించుకుంది ఆమె అందాల్ని కళ్ళతో జుర్రేస్తూ బొమ్మలా నుంచున్నాడతను ''అంచు ఎంతబాగుందో ! ఏదీ, పైటచెంగు చూడనీ !'' అంటూ సున్నితంగా కొంగు అందుకున్నాడు

''ముట్టుకోకు ! నలిగిపోతుంది !'' అంటూ కొంగులాక్కోబోయిందామె

''నలిపెయ్యాలనులే చారూ ! ఈ చీరలో నిన్ను చూస్తుంటే నామతి పోతోంది '' అంటూ వెంకూ ఆమెచెయ్యి పట్టుకున్నాడు

ఆమె కంగారుపడిపోయి, ''ఇదేంటమ్మా ? చెయ్యి వొదిలిపెట్టు !'' అంటూ గింజుకుంది.

చటుక్కున కావిలించుకున్నాడు వెంకూ

ఏడుపు మొదలెట్టేసింది చారుమతి

అతడి చెంపలు ఆమె చెంపల్ని రాచుకున్నాయి అతడి పెదవులు ఆమె పెదవుల్ని హత్తుకున్నాయి చారుమతి ఏడుపు టక్కున ఆగిపోయింది ఆమె మరి కదల్లేదు

రెక్కలు కట్టుకుని ఎక్కడికో ఎగిరిపోతున్నట్లు, ఏదో ఆనందసీమలో దిగబోతున్నట్లూ అనిపిస్తోందామెకు ఆ అపూర్వ సుఖడోలికలో కాలు మోపటానికి భయంగావున్నా, కాలు వెనక్కి తీసుకోటానికి ఆమెమనసు సుముఖంగాలేదు ఏదైతే, అది కానీ ! మృత్యువులో యింతసుఖం వున్నప్పుడు, ఏడ్చి మొత్తుకోవటం దేనికీ ?

ముఖాలమీది సిగ్గుల్ని వూడ్చేస్తున్న వేడి ఉచ్ఛ్వాస నిశ్వాసాలూ, హత్తుకుంటున్న రొమ్ముల చాటున గుండెచప్పుళ్ళు, ఎక్కడెక్కడో స్పృశిస్తున్న చేతివేళ్ళ కొసల్లోనుంచి నరనరాల్లోకి ప్రవహిస్తున్న వీణాస్వనాలూ—ఇవన్నీ మౌనక్షణాలు కానేకావు, ఆ ఇద్దరిమధ్యా జరుగుతున్న నిర్విరామ సంభాషణలు!

గడిచినవి క్షణాలో, గంటలో, యుగాలో ఆమెకు తెలియదు అంతసేపూ తొలిపులకలు రేపిన తుఫాను బలం పెంచుకుని ఒడ్డు దాటబోతున్న దశలో, గాలి దిశమారింది

వీధి ముంగిట్లో సుబ్బమ్మ గొంతు — ''మా తోడికోడల్ని బస్సెక్కించిటానికి వెళ్ళానమ్మా!'' ఎవరితోనో అంటోంది

ఎంతటి తుఫానుకైనా గుండెలు జల్లుమనకుండా వుంటాయా ? భీభత్సం చెయ్యకుండా పొగమంచులా విడిపోయింది తుఫాను ఒక్క గంతులో ఇంట్లోకి వెళ్ళిపోయాడు వెంకూ పూలమొక్కల దగ్గరే నిలబడిపోయింది చారుమతి

దొడ్లోకి వచ్చిన స్థూలకాయురాలు సుబ్బమ్మ టక్కున ఆగిపోయి, ''ఎవరదీ ? నువ్వా చారుమతీ ! ఏం చేస్తున్నావిక్కడ ?'' అంది

''పువ్వులు కోసుకుంటున్నానత్తా !'' చారుమతి గుండెలింకా అదురుతూనే వున్నాయి.

''ఎంతసేపయింది నువ్వొచ్చి ?''

''ఇప్పుడే !''

సుబ్బమ్మ పరీక్షగా ఒకటి రెండు క్షణాలు ఆమెవైపు చూసి, ''అచ్చమ్మా బుచ్చమ్మా చెప్పుకుంటుంటే ఏమో అనుకున్నాను నిజంగా ఎంత ముద్దొస్తున్నావే చీరలో !'' అంది

ఈ మెప్పు చారుమతి చెవిలోకి ఎక్కనేలేదు గాలిలో కలిసిపోయింది చూరుకింద చిందులువేసే వాననీటి బుడగల్లా యింకా ఒంటిమీద పొరాడుతున్న పులకల్ని మోసుకుంటూ, తలపుల బరువునంతా అరమోడ్పు కళ్ళమీదికెత్తుకుని మౌనంగా ఇంటికి నడిచిందామె

* * *

కొందరి ఆంతర్యాలు వాళ్ళకే తప్ప హరిహర బ్రహ్మాదులకైనా అంతుబట్టవు జరిగిందంతా నెమరువేసుకుంటూ మైమరపులతో ఏకాంతంగా పొద్దుపుచ్చిన చారుమతి, ఆ సాయంకాలం చీరవిప్పి జాగ్రత్తగా మడతపెట్టి ట్రంకుపెట్టెలో దాచింది దాన్ని మళ్ళీ ఎప్పుడు కట్టుకోవాలో ఆమెకు తెలుసు!

తూనీగలా తుర్రుమంటూ చక్కర్లుకొట్టే చారుమతి ఒక్క సుబ్బమ్మ యింటికే కాదు, అసలు పొరుగిళ్ళకు వెళ్ళటమే బొత్తిగా మానుకుంది సిగ్గు ఆమె కాళ్ళకు సంకెళ్ళు వేస్తే, కాలు మోపటానికి లోకంలో యింకెక్కడా తావే లేదన్నట్లు ఆమె తలమీదికెక్కి కూర్చున్న నిద్రలేని ఆలోచనలు ఆ ఒంటరిదాన్ని సందడిలో పడవేశాయి

### అదను

గట్టి బియ్యపుగింజ
నీటితో జేరి పొయ్యెక్కితే
పదునులో మెత్తబడుతుంది
నిజాయతీ యువకుడు
సర్కారుతో జేరి జీపెక్కితే
అదను చూసి మెతకబడతాడు

పి. వి. పర్వేశ్వరశర్మ

వీధిలో వెంకూ విగ్రహం కనిపిస్తేచాలు, ఆమె గుండె గుబగుబ మంటుంది మరుక్షణం లేడిలా చెంగున ఇంట్లోకి వెళ్ళిపోతుంది ఇంటిముందు నుంచి వెంకూ వెళ్తున్న ప్రతిసారీ, వీధివైపు కిటికీ దగ్గర ఒక్క రెక్కమాత్రం తెరిచి నుంచుంటుంది తల పక్కకు తిప్పి ముందుకువెళ్ళే వెంకుకు, నీలాకాశంలో తెల్లని జాబిల్లిలా, కిటికీ వెనక చారుమతి ముఖం మాత్రమే కనిపిస్తుంది అతడి అందం గురించిన అభిప్రాయాలు — తొలకరి వానకు తడిసిన విత్తుల్లా కొత్తగా మొలకలు వేశాయి, ఆమె ఊహల్లో ! 'ఈ వెంకూ సినిమాల్లో ఎందుకు చేరలేదో ?' అన్న తలపు ఆమెను గగుర్పాటుకు లోనుచేస్తుంది

—ఈ చీరలో నువ్వు చాలా అందంగా వున్నావని అన్నారుకదూ అందరూ ? — నువ్వు కట్టుకున్నందుకు ఈ చీర ఎంత అందంగా వుందో తెలుసా?— అంచు ఎంత బాగుందో ! ఏదీ, పైట చెంగు చూడనీ !— నలిపెయ్యాలనులే చారూ ! ఈ చీరలో నిన్ను చూస్తుంటే నామతి పోతోంది ! క్షణమైనా విరామంలేకుండా చెవిలో ఒకటే రొద ! ముఖంనిండా ముసిముసి నవ్వుల సరిగమలు !

బంగారమూ వెలిగారమూ వేడెక్కి కరిగి కలగలిసి ఒకేముద్దగా మారినట్లు, ఆ ఒక్క బిగి కౌగిలింతతోనే తమ ఇరుమనసులూ పెనవేసుకుని ఒక్కటైనాయనీ, పలుకు ఒకరిదైతే తలపు మరొకరిదనీ — తిరుగులేని నమ్మకం ఒకటి చారుమతి గుండెల్లో వేళ్ళు తన్నుకుంది

ఆ వేడి ఊర్పుల గమగమలు, వింటెనారిలా విలవిలలాడిన ఆ పెదవుల తుమతుమలు, తీగెలు కలిసిన ఆ గుండెచప్పుళ్ళ టమటమలు, ఆ చేతివేళ్ళ రిమరిమలు, ఒంటిమీద విద్యుత్తులా పొరాడిన ఆ గిలిగింతల చిమచిమలూ — ఇవి కేవలం ఆనంద బ్రహ్మానుభూతులు మాత్రమేకావు, కనుచాటు ప్రియుడితో అన్యోన్యంగా సహవసించటానికి ఉపకరించే వహితసిద్ధులు !

గమగమలు, తుమతుమలు, టమటమలు, రిమరిమలు, చిమచిమలు — ఏమిటీ వీటి అర్థం ? ప్రేయసీప్రియులు దేశాంతరాలలోవున్నా, ఈ భాష చాలదా, మనసువిప్పి మాట్లాడుకోటానికీ, వీనులప్పగించి వినటానికీ ?

ఆమె మూగకలలన్నీ కౌగిట్లో ముల్లెలో, కనుగట్టే కల్లలో తేలిపోవటానికి మరో ఆరునెలలు పట్టింది

చారుమతి పులకింతల చవిమూచిన రెండు నెలలకు వెంకటాచలపతికి బ్యాంకులో ఉద్యోగం వచ్చింది, అరవైమైళ్ళదూరంలోవున్న వూర్లో ! అతను వెళ్ళి ఉద్యోగంలో చేరాడు ఆదివారాలలో మాత్రం — అంటే ఏడురోజులకొకసారి — ఇంటికొచ్చి పోతున్నాడు

మరో రెణ్నెల్లకు, అతడికి పిల్లనిస్తామంటూ ఎవరోవచ్చి వెళ్ళారు అమ్మలక్కలు చెప్పుకోకుండా వుంటారా, చారుమతి చెవిని పడకుండా వుంటుందా? చారుమతి దిగాలుపడిపోయింది అయినా ఆమెకో గురిలేకపోలేదు తనకోసం వెంకూ ఆ సంబంధం వొద్దంటాడన్న నమ్మకం !

ఆమె నమ్మకం వమ్ముకాలేదు "ఏమే దేవకీ! మా వాడికి నీ కూతుర్నిస్తావా ?" అంటూ మంత్రాలు మొదలెట్టింది సుబ్బమ్మ వెంకూ చెప్పి వుంటాడు — 'నా కొడుకు నీ కూతుర్నే చేసుకుంటానంటున్నాడు' అని ఏ వియ్యంకురాలూ పైకి అనదు కదా ?

అయితే ఆ ప్రయత్నం ఫలవంతం కాలేదు వెంకూ తల్లిదండ్రులు ఏభై వేలు కట్నం అడిగారు "అంతశక్తి నాకులేదు ఇరవై కంటే ఎక్కువ ఇచ్చుకోలేను" అన్నాడు చారుమతి తండ్రి

"ఏమిటీ ? ఇరవయ్యా! ఏమిటనుకుంటున్నారు మా వాణ్ణి ? వాడేం వాజమ్మ కాదు ఎం కాం చదువుకున్నాడు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు ఏభై వేలిచ్చే వాళ్ళెవరూ లేక, మీ పిల్ల నడుగుతున్నామనుకుంటున్నారా ?" అంటూ మూతి మూడు వంకర్లు తిప్పింది సుబ్బమ్మ

రోజులు గడుస్తున్నాయి వేరే సంబంధాలలో దేన్ని ఏరి కోరుకోవాలో తోచక సతమతమై పోతున్నారు సుబ్బమ్మా, ఆమె మొగుడూ

వెంకూ నుంచి రహస్యంగా తనకేదైనా ఉత్తరం వస్తుందేమోనని వేయికళ్ళతో ఎదురు చూడసాగింది చారుమతి ఒక ఆదివారం మధ్యాహ్నం ఇందిరక్క కొడుకు— ఆరోతరగతి చదివే అప్పారావు— "చారక్కా! చందమామ తెచ్చానిదిగో!" అంటూ ఇంట్లోకొచ్చాడు చందమామను ఆమె చేతబెట్టి, తగ్గు గొంతుకతో "మీ అమ్మెక్కడా" అన్నాడు

"లోపల నిద్రపోతోంది ఏం ?"

"ఉష్!" అంటూ, ఆమెకు చీటి ఒకటిచ్చాడు వాడు

అందులో వున్నది ఒక్క వాక్యమే —" గుళ్ళో నీకోసం ఎదురుచూస్తుంటాను"

"ఎవరిచ్చార్రా అప్పూ ఇది ?"

"వెంకు మామయ్య!"

"నువ్వు చదివావా దీన్ని ?"

వాడు పళ్ళికిలించాడు

పెదాలమీది చిరునవ్వును చూపుడు వేలితో నొక్కి, చిరుకోపంతో వాడివైపు చూసిందామె "ఎవరికీ చెప్పకేం ?"

"చెప్పన్లే! వెంకు మామయ్య వన్ రుపీ యిచ్చాడు నువ్వూ యిస్తావా ?"

## తొయ్యిలి కట్టిన తొలిచీర

"ఇవ్వను పో!" అంది చారుమతి వాడు వెళ్ళిపోబోతుంటే, "ఇదిగో తీసుకో!" అంటూ రూపాయి యిచ్చింది

చీటీలోని ఒక్కమాటతోనే, జరగబోయే కథను అర్థం చేసుకుంది ఆమె సాయంకాలం తాను గుడికి వెళ్ళటం, ఖాయం కట్నం కోసం కొండెక్కి కూర్చున్న తల్లిదండ్రుల్ని కిందికి దించలేని వెంకూ ఏదో పథకం వేసినట్టున్నాడు అతను ఉద్యోగం చేస్తున్న వూరికో, మరో వూరికో తనను తీసుకుపోయి గుళ్ళో పెళ్ళి చేసుకుంటాడు! తరువాత, సుబ్బమ్మత్తకు తాను కోడలు కాకుండా పోతుందా, సుబ్బమ్మత్త తనకు అత్త కాకుండా పోతుందా ?

పొద్దు వాలగానే పూలూ పళ్ళూ తీసుకుని "గుడికి!" అంటూ ఒంటరిగా బయలుదేరింది చారుమతి సుబ్బమ్మత్త యింటి ముందునుంచే వెళ్ళాలి "ఎక్కడికే చారూ ? గుడికేనా ?" అంది సుబ్బమ్మ

కాదంటే ఏం కష్టమో, ఔనంటే ఏం నష్టమో తేల్చుకోలేక, "ఔనత్తా!" అంది చారుమతి

"ఒక్క నిమిషం! నేనూ గుడికే!" అంటూ ఇల్లు తాళం వేసుకుని, వెంట తగులుకుంది సుబ్బమ్మ "రైలుకెళుతున్నానంటూ ఇంతకుముందే వెళ్ళాడువాడు ఇంట్లో మాత్రం ఏం పనుంది నాకు ? నీతో వస్తే కాలు కదిపినట్లయినా వుంటుంది, పద పద!"

చారుమతికి కాళ్ళాడలేదు సుబ్బమ్మచేతిలో ఆమె లోపుడుబండి అయిపోయింది

గుడి చేరుకున్నారు

ప్రాకారాలలోపల తచ్చాడుతూ కనిపించాడు వెంకూ

"ఇదేమిట్రా, ఇక్కడున్నావ్ నువ్వు ? ఇది రైల్వేస్టేషను కాదు."

వెంకటాచలపతికి కోపమొచ్చింది "సరేలేవే! ఆ సంగతి నాకు తెలుసు గుడికి రావటం కూడా తప్పేనా ?"

"అంతకోపమెందుకురా నీకు ? సరే వెళ్ళు — టైమవుతుంది! దేవుడికి కొబ్బరికాయకొట్టి నేనూ ఈ పిల్లా ఇంటికెళ్తాం"

గంపకింద కోడి దొరకని నక్కలా వెళ్ళిపోయాడు వెంకూ

చిత్తం చెప్పులమీద, భక్తి శివుడిమీద అన్నట్లుగా పొరలి కళ్ళు కప్పుకుంది చారుమతి

ఇద్దరూ కోనేటి గట్టున కూర్చున్నారు సుబ్బమ్మ కొబ్బరిచిప్ప పగలగొట్టి ఒప్పుగ పెడుతోంది చారుమతి చెంపలమీద కన్నీళ్ళు కారుతోంది

"అదేమిటే ? ఏం పడింది కంట్లో ?"

చారుమతి ఉలికిపడి చెంపలు తుడుచుకుంది

"కొబ్బరి ముక్కలు తిను వేలెడంతలేదు వెధవ, ఆ ఇందిర కొడుకు అప్పారావుగాడు, నా దగ్గిర కూడా రూపాయ్ కొట్టేశాడు లేకపోతే ఇంతలావు శరీరాన్ని దొర్లించుకుంటూ యింత దూరం నేనెందుకొస్తాను ? పుట్టగానే తెలివి మీరిపోతున్నారమ్మా ఈ కాలం పిల్లలు!"

చారుమతి తల వొంగిపోయింది

"అదికాదే పిల్లా! ఇరవై వేలకు మొగుడే దొరకడా నీకు ? మా వాడు తప్పితే లోకంలో మరో మొగాడే లేడా ?"

కోపంగా కళ్ళు పైకెత్తింది చారుమతి

"ఇవేం కోపాలమ్మా! కట్నం తక్కువని, చచ్చినా ఈ సంబంధం వొద్దనేశారు కదా వాడి నాన్నగారు ? వాడు మరోపిల్ల మెళ్ళో మూడు ముళ్ళు వెయ్యాలని రాసిపెట్టివుంటే, నువ్వేం చెయ్యగలవు ?"

"ఏం చేస్తానో యిప్పుడెందుకులే ? ముందే చెబితే, బెదిరింపులంటారు"

"ఏం జేస్తావేమిటీ ?"

"అసలు మీ అబ్బాయి నన్ను తప్ప యింకెవర్నయినా చేసుకుంటే కదా ?"

"చేసుకుంటాడే! చేసుకుతీరతాడు"

"అత్తా!" కన్నీళ్ళాగలేదు చారుమతికి 'అంతపని జరిగితే నేను ఉరేసుకు చచ్చిపోతాను"

"నోరు ముయ్యవే! బెదిరిస్తున్నావా ?"

ఒక నిమిషం మౌనంగా గడిచింది

"ఏమే చారూ ? వాడూ, నువ్వూ ఒక గూటి పంకల్లా మాట్లాడుతున్నారు, ఏం విడ్డూరమే


మీ అభిమాన రచయిత్రి
త్వరలో.. యద్దనపూడి సులోచనారాణి
సీరియల్
యువ మాసపత్రికలో ప్రారంభం!




డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

### కె. ఎస్. ఆర్. – బళ్లారి

నా కుమారుని వయస్సు 6 సంవత్సరములు వయస్సుకితగ్గ పొడవులేదు నేను పొట్టిగా వుంటాను అందువల్ల నా కుమారుడు గూడా పెరగడేమోనని భయముగానున్నది ఏమైనా టానిక్కులు గాని, మందులుగాని వాడమంటారా ?

★ పొడుగు పెరగడం అనేది తల్లిదండ్రుల పొడవుమీద, వంశంలోని దగ్గర బంధువుల పొడవు మీద ఆధారపడి వుంటుంది పొడుగు పెరుగుతారా లేదా అనేది యుక్తవయస్సు వచ్చేటప్పుడు తీర్మానించవలసి వుంటుంది మీ కుమారునికి ప్రస్తుతం 6 సం లే కాబట్టి ఇప్పటి నుండి ఖంగారు అనవసరం మందువల్ల, టానిక్కువల్ల, పొడుగు పెరగటం జరుగదనే చెప్పవలసి వుంది

### కె. ఎస్. ఎం. – పామర్రు

క్షయ రోగానికి ఏ మందులు వాడతారు, ఎన్నాళ్ళు వాడాలి ? తక్కువ వ్యవధిలో వాడే మందులు ఉన్నాయా ?

★ ఇసోనికోటినిక్‌యాసిడ్ హైడ్రజైడ్, స్ట్రెప్టోమైసిన్, పారా అమైనోసాలిసిలిక్‌యాసిడ్, థై ఆసిటజోన్ అనే మందులలో ఏ రెండింటినైనా వైద్యుల సలహామేరకు కనీసం 18 నెలలపాటు వాడవలసి ఉంటుంది

ప్రస్తుతం ఈ కాలవ్యవధిని తగ్గించటానికి పునఃపరిశీలనా కార్యక్రమాలు జరుగుతున్నాయి రిఫాంపిసిన్ అనే మందు వాడటంవల్ల చికిత్సా కాలపరిమితిని తగ్గించవచ్చని నిపుణుల అంచనా

### కె. వి. ఆర్. – చినగంజాం

సిఫిలిస్ రోగం ఎందువల్ల వస్తుంది ? ఈ రోగం రాకుండా ముందు జాగ్రత్తలు ఉన్నాయా ?

★ ట్రెపోనీమా పాలిడం అనే స్పైరిల్లం, లైంగిక కలయిక ద్వారా శరీరంలో ప్రవేశించటంవల్ల సిఫిలిస్ ఏర్పడుతుంది.

ఈ రోగం రాకుండా ఉండటానికి రోగగ్రస్తులయిన స్త్రీ, పురుషులతో కలువకపోవటమే ముందు జాగ్రత్త అని చెప్పాలి రోగము ఉందా లేదా అని తెలుసుకోలేనప్పుడు నిరోధ్ లాంటి తొడుగులు వాడటం అవసరం

### ఎస్. ఎస్. ఆర్. – రావులపాలెం

మాకు ఈ మధ్యనే వివాహం అయినది మేము గర్భనిరోధక మాత్రలు వాడదామనుకుంటున్నాము టాబ్లెట్స్ పేరేమిటి ? వాటిని ఎలా వాడవలెను ?

★ నోరోసైక్లిన్, గైనోవ్యులార్, మొదలయిన మాత్రలు మందుల దుకాణాలలో దొరుకుతాయి వాటిని వైద్యులు వ్రాసి ఇస్తే మందుల షాపులో అమ్మటం జరుగుతుంది లేకపోతే ఏ కుటుంబ నియంత్రణ కేంద్రానికి వెళ్లినా వీటిని ఉచితంగా సరఫరా చేస్తారు

వీటిని స్త్రీలు, ఋతుస్రావం మొదలయిన అయిదవ రోజునుంచీ వరుసగా రోజుకి ఒకటి వంతున వాడవలసి ఉంటుంది ప్రస్తుతం మార్కెట్‌లో ప్రతి రోజూ వేసుకొనేందుకు వీలుగా (ఋతు సమయంలో కూడా) మాత్రలు లభ్యం అవుతున్నాయి

### పి. ఎ. ఆర్. – అవంతగిరి

సాధారణంగా ప్రతి వెయ్యిమంది మనుష్యుల లోనూ 999 మందికి చిన్నప్పుడు కంటి చూపు బాగా వుంటుంది కదా ! కాని వారి వయస్సు ముదిరిన కొలది కంటి చూపు క్రమంగా తగ్గుతూ వస్తుంది ఇది కేవలం విటమిన్ 'ఎ' లోపమని నేను చాలా పుస్తకాలలో చదివాను ?

★ విటమిన్ 'ఎ' లోపంవల్ల, రేచీకటి, కండ్లలో పుండు ఏర్పడటం, కండ్లు కనబడక పోవటం జరుగుతుంది కాని వయస్సు ముదిరేకొద్దీ దృష్టి మాంద్యం రావటం జరుగదు వయస్సు మీరిన వారిలో తప్ప, మామూలు వారిలో సాధారణంగా కంటి చూపు తగ్గుతూ రావటం జరుగదు అలా జరిగినప్పుడు కళ్లలో ఏర్పడే ఇతర రోగాలు కారణం అవుతాయి ●

---

ఋది ? మీరిద్దరూ కలిసి ఎన్నేళ్ళు కాపురం చేశారేమిటి ? ''

ఏమో ? ఆ తొలి కౌగిట్లో ఏళ్ళే గడిచాయో, పూళ్ళే గడిచాయో చారుమతి మాత్రం ఎలా చెప్పగలదు ?

గమగమ తుమతుమ టమటమ – ఏ మర్మమవుతుంది సుబ్బమ్మకు ?

''మీ యిద్దరిమధ్యా ఏదో వుంది వాడికి నువ్వూ, నీకు వాడూ మందో మాకో పెట్టేసుకున్నట్టున్నారు ఆ రోజు నేను ఇంట్లో లేనప్పుడు నువ్వు దొడ్లో కనిపించావు చూడూ, అప్పుడే నాకు అనుమానమొచ్చింది. ఏమీ లేదంటే, నేను నమ్ముతానా ?''

''ఛీ, అదేంలేదు !'' అంది చారుమతి అవమాన భారంతో.

సుబ్బమ్మ సన్నగా నవ్వింది ఆ నవ్వు గుమ్మడిపండు చాయ !

''ఏమోనమ్మా, వుందో లేదో నాకెందుకు ? వాడు కద్దు, నువ్వు కద్దు ! నేను చెయ్యగలిగిందేదైనా వుంటే చేస్తాను – చెయ్యక చస్తానా మరి ? ఒకటి మాత్రం గుర్తుంచుకో – చచ్చి సాధిస్తాననే వాళ్ళను చూస్తే మాత్రం నాకు మొత్తబుద్దేస్తుంది ఇక పోదాంలే ! నన్ను కాస్త పైకి లేపు !'' అంటూ ఒక చేతిని నేలకు ఆన్చి, మరో చేతిని చారుమతికి అందించింది సుబ్బమ్మ

* * *

చాటుగా పెళ్ళాడదామనుకున్న వెంకటాచలపతి బాహాటంగానే మూడు ముళ్ళూ వేశాడు, చారుమతి మెడలో !

పెళ్ళికూతురి యింట్లోనే శోభనం ! పట్టుచీర రెపరెపలతో చారుమతి గదిలో అడుగు పెట్టింది ఆరు నెలలుగా అతడి కోసం అణచిపెట్టుకున్న ఆరాటమంతా కరిగి, కళ్ళు ఊటలెత్తి, ఆమె చెంపలు అద్దాల్లా తడిశాయి తన ఎదురుచూపుల్నీ, విరహతాపాన్నీ, ఆశల తియ్యదనాన్నీ, అమాయికపు నమ్మకాన్నీ వమ్ము చెయ్యనందుకు కృతజ్ఞతగా, నడక నేర్చిన పువ్వులా అతడి పాదాలమీద వాలింది పువ్వును తాకినంత సున్నితంగా అతడామెను లేవనెత్తి, గుండెల మీదికి చేర్చుకున్నాడు

మౌనమే వాళ్ళ పలకరింపులు !

వెంకూ నోరు విప్పాడు ''చారూ ! మన పాటకు పల్లవి ఎక్కడా ?''

''అంటే ?'' అన్నాయి ఆమె కళ్ళు

''అదే ! నీ తొలి చీర !''

అతడివైపు కొంటెగా చూసింది చారుమతి మంచం మీద తలగడను తిరగేసి, అక్కడ దాచి వుంచిన చీరను పైకి తీసింది

''కట్టుకో !''

తల అడ్డంగా వూపింది చారుమతి

''కళ్ళు మూసుకుంటాలే !''

''ఊహుఁ !''

''వెనక్కి తిరిగి నుంచుంటాలే !''

కాసేపటికి, రెడీ అన్నట్టుగా కిసుక్కున నవ్విందామె

వెంకూ కళ్ళు తెరిచి ఆపాదమస్తకం ఆమెను చూస్తూ నిలబడి పోయాడు తొలి చీర మడతల్లో కునికిపాట్లు పడ్డ పులకలన్నీ, దోగాడే పసిపాపల్లా ఉలికిపడి లేచి కూర్చుంటున్నాయి

''మన తొలిపాట ఈ చీరలోనే పూర్తికావాలని నువ్వు కూడా అనుకున్నావు కదూ ?''

ఆ మాటకు బదులు చెప్పలేక, తన సిగ్గు ముఖాన్ని దాచుకుంది చారుమతి ●